మంత్రి సీతక్కకు వినతిపత్రం ఇస్తున్న గాంధీనాయక్

1995 చట్టాన్ని రద్దు చేయాలని వినతి

జనగామ, జూలై 26 (నమస్తే తెలంగాణ) : స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే వారికి ఇద్దరి కంటే ఎక్కువ పిల్లలున్నా అర్హత కల్పించాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్కకు 1995 చట్టం రద్దు కమిటీ అధ్యక్షుడు ధరావత్ గాంధీ నాయక్ కోరారు. ఈ మేరకు శుక్రవారం హైదరాబాద్‌లో మంత్రికి వినతిపత్రం అందజేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఇద్దరికంటే ఎక్కువ మంది పిల్లలు కలిగిన వారికి స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీకి అనర్హత కలిగించిన 1995 చట్టాన్ని రద్దు చేయాలని ఆయన కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన మంత్రి సీతక్క ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు గాంధీనాయక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇట్టడి లింగారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, గొడిశాల నవీన్, రాజ్ కుమార్, కొండ సమ్మయ్య, కిషన్‌నాయక్, భూక్యా వెంకట్, బిచ్యా తదితరులు పాల్గొన్నారు.

సందేహాలుంటే ఏఈవోలను సంప్రదించాలి

దేవరుప్పుల, జూలై 26: వ్యవసాయ రుణాలను రాష్ట్ర ప్రభుత్వం మాఫీ చేసిన నేపథ్యంలో దీనికి సంబంధించిన సమాచారం కోసం క్లస్టర్ కేంద్రాల్లోని వ్యవసాయ విస్తరణాధికారులను సంప్రదించాలని పాలకుర్తి డివిజన్ వ్యవసాయ అధికారి పరశురాం తెలిపారు. మండలంలోని కడవెండి రైతువేదికలో శుక్రవారం ఆయన రైతులతో మాట్లాడారు. ప్రస్తుతం రూ.లక్ష వరకు రుణమాఫీ చేశారని, ఇందులో సందేహాలున్నవారు ఏఈవోలను సంప్రదిస్తే నివృత్తి చేస్తారన్నారు. రుణమాఫీ అయిన రైతులు బ్యాంకులకు వెళ్లి రెన్యూవల్ చేయించుకోవాలని సూచించారు. పాస్‌పుస్తకాలు పొందిన రైతులు రైతుబీమాకు దరఖాస్తు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఏఈవో సంతోష్ పాల్గొన్నారు.

గుంతలమయమైన రోడ్డుకు మరమ్మతు

వడ్లకొండ రోడ్డుపై మట్టిపోయిన్తున్న పోలీసులు

జనగామ రూరల్, జూలై 26 : జనగామ-వడ్లకొండ రహదారిలో కల్వర్టు నిర్మాణ పనులు జరుగుతున్న బైపాస్ రోడ్డు వర్షానికి దెబ్బతిని బురదమయమైంది. ఈ నేపథ్యంలో జనగామ డీసీపీ రాజమహేంద్ర నాయక్ ఆదేశాలతో శుక్రవారం స్థానిక పోలీసులు మట్టి, సిమెంట్ కంకర పోయించి తాత్కాలిక మరమ్మతులు చేశారు. హుస్నాబాద్-జనగామ రహదారిపై నిత్యం వాహనాల రద్దీ పెరగడంతో ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డు దెబ్బతింది. గుంతలమయమైన రోడ్డుపై ప్రమాదాల నివారణకు పోలీసులు మట్టిపోయించి చదును చేయించడంతో వాహనదారులు హర్షం వ్యక్తం చేశారు.

మృతుల కుటుంబాలకు పలువురి పరామర్శ

మృతదేహానికి నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ నాయకుడు పల్లా సుందరరాంరెడ్డి

దేవరుప్పుల, జూలై 26 : మండలంలోని సింగరాజుపల్లికి చెందిన మాజీ ఉప సర్పంచ్ కొండా చినబుచ్చిరెడ్డి తల్లి లక్ష్మి (85), బీఆర్ఎస్ నాయకుడు రాపాక రోషాలు తండ్రి భిక్షపతి(75) శుక్రవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, తీగల దయాకర్, బస్వ మల్లేశ్ మృతదేహాలను సందర్శించి నివాళులర్పించారు. మృతుల కుటుంబాలను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ కత్తుల విజయ్‌కుమార్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు గడ్డం రాజు, గ్రామ అధ్యక్షుడు మేకపోతుల నర్సింహులు, కత్తుల సోమిరెడ్డి, మాజీ సర్పంచ్ గోపాల్దాస్ మల్లేశ్, ఏఎంసీ డైరెక్టర్ కుతాటి నర్సింహులు, యూత్ మండల అధ్యక్షుడు నవీన్ నాయక్, రచ్చ ఎల్లప్ప, దాసగోని భిక్షపతి, వడ్లకొండ పద్మయ్య, మేడ రాజు, కొమ్ము రాంచందర్, మేడ స్వామి, రాపాక నర్సయ్య, రాపాక ప్రభాకర్, సురేందర్, నరేశ్ పాల్గొన్నారు.

ప్రమాద స్థలాన్ని పరిశీలించిన సీఐ

కొడకండ్ల, జూలై 26 : మండలంలోని రంగాపూర్ ఎక్స్ రోడ్డు వద్ద గురువారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందిన నేపథ్యంలో ఘటనా స్థలిని పాలకుర్తి సీఐ మహేందర్‌రెడ్డి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్సు, స్కూటీ ఢీకొన్న ఘటనలో జనగాం సాయికిరణ్(20) మృతి చెందగా, చల్ల జయంత్ తీవ్రంగా గాయపడ్డాడని ఆయన తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ మహేందర్‌రెడ్డి తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

I, the under signed **KATTEKOLA SREEVIDYA**, (New Name) previously called **NAGAVARAPU RAJITHA** (Old Name), and Residing of H.No. 2-12-294/1, Road No. 13, Vijaya Ganapthi Colony, Kakatiya University, Hanumakonda Mandal, HANUMAKONDA District, Pin Code: 506009, T.S., Solemnly declare.

WANTED

★Wanted PRO's for MBBS in Abroad Education. Please Contact Phone No. 8121554649.
NTW-314856

DOCUMENTS MISSING

★My name is **CHIDARA SHIVA GANESH GUPTA, S/o. MUKTEESHWAR GUPTA,** I lost my original registered documents No. **627/1984 of SRO Sangareddy** while traveling from Pochammaidan to Mattewada, If anyone shows up, please provide. H.No. 5-57, Mattewada, Warangal.
NTW-17175

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

ఎస్సైని కలిసిన బీఆర్ఎస్ నాయకులు

దేవరుప్పుల, జూలై 26: ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సృజన్‌కుమార్‌ను శుక్రవారం బీఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ ఎస్సైని సత్కరించారు. ఆయన వెంట ఆలకుంట్ల యాదగిరి, తోటకూరి దశరథ, రెడ్డిరాజుల అబ్బసాయిలు, మాజీ సర్పంచ్ గేమానాయక్, దేవానాయక్ ఉన్నారు.

కిరాణా షాపులో చోరీ

పాలకుర్తి, జూలై 26: మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న కిరాణ షాపులో గుర్తు తెలియని వ్యక్తులు చోరీకి పాల్పడ్డారు. బాధితుడు ప్రకాశ్ తెలిపిన వివరాల ప్రకారం .. గురువారం కిరాణా షాపు నిర్వహించిన అనంతరం రాత్రి తాళం వేసి ఇంటికి వెళ్లాడు. అదే రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు షాపు తాళాలు పగలగొట్టి చోరీ చేశారు. షాపులో నగదు చోరీకి గురైందని ప్రకాశ్ శుక్రవారం పోలీసులకు ఫిర్యాదు చేయడంతో దర్యాప్తు చేస్తున్నారు.

మృతుల కుటుంబాలకు కడియం పరామర్శ

చిల్పూరు, జూలై 26 : మండలంలోని కొండాపూర్‌కు చెందిన కాంగ్రెస్ సీనియర్ నాయకుడు ఇట్టబోయిన రవి, మోతె రాజు, మల్కాపూర్‌కు చెందిన మేడిచర్ల రామయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి మృతుల కుటుంబాలను శుక్రవారం పరామర్శించారు.

ఒకేచోట ప్రభుత్వ కార్యాలయాల సముదాయం

- నియోజకవర్గ కేంద్రంలో నిర్మాణానికి దసరా నాటికి శంకుస్థాపన
- స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం


స్టేషన్‌ఘన్‌పూర్‌లో స్థలాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 26 : నియోజకవర్గ కేంద్రంలో ఒకేచోట ప్రభుత్వ కార్యాలయాల భవన సముదాయ నిర్మాణ పనులకు దసరా నాటికి శంకుస్థాపన చేసేందుకు కృషి చేస్తానని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం డివిజన్ కేంద్రంలో రెవెన్యూ డివిజన్ కార్యాలయాల భవన సముదాయాన్ని నిర్మించేందుకు అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్, ఆర్డీవో డీఎస్ వెంకన్నతో కలిసి శుక్రవారం ఆయన స్థలాలను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం వచ్చాక జిల్లాల పునర్ వ్యవస్థీకరణ, కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త మండలాలు ఏర్పడడంతో పరిపాలన సౌలభ్యం మెరుగైందన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ రెవెన్యూ డివిజన్ ఏర్పడి ఆరేళ్లయినా ప్రభుత్వ కార్యాలయాలు లేకపోవడంతో అధికారులు ప్రజలకు మెరుగైన సేవలు అందించలేక పోతున్నారని తెలిపారు. డివిజన్ కేంద్రంలోని తహసిల్, ఎంపీడీవో కార్యాలయాలు శిథిలావస్థకు చేరాయని, వీటికి కూడా నూతన భవనాల నిర్మాణం చేపట్టాల్సి ఉందన్నారు. 20 ప్రభుత్వ కార్యాలయాలు ఒకే చోట ఉండేలా, పార్కింగ్ సమస్య లేకుండా ఉండేందుకు జీ ప్లస్ వన్ పద్ధతిలో భవన నిర్మాణం చేపడుతామన్నారు. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డికి విన్నవించగా సానుకూలంగా స్పందించారన్నారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దార్ డీ వెంకటేశ్వర్లు, పీఆర్ డీఈ రాజగోపాల్‌రావు, ఏఈ రామకృష్ణారావు, ఆర్ అండ్‌బీ డీఈ జీవన్‌కుమార్, ఏఈ రవీందర్ రెడ్డి, నాయకులు జూలుకుంట్ల శిరీశ్‌రెడ్డి, నరేందర్ రెడ్డి, బెలిదె వెంకన్న, బూర్ల శంకర్, ఇల్లందుల శ్రీనివాస్, మధుసూదన్‌రెడ్డి, అంబటి కిషన్‌రాజు, రామకృష్ణ, వెంకటయ్య పాల్గొన్నారు.

విద్యార్థులకు న్యాయం చేయాలని వినతి

ఎస్టీకి పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు వసతి గృహాల్లో సీట్లు పెంచాలని బీఆర్ఎస్వీ నియోజకవర్గ ఇన్‌చార్జి లకావత్ చిరంజీవి కోరారు. ఈ మేరకు ఎమ్మెల్యే కడియం శ్రీహరికి వినతిపత్రం అందించారు. చిరంజీవి మాట్లాడుతూ హాస్టళ్లలో తక్కువ సీట్లు కేటాయించడంతో ఎస్టీ విద్యార్థులకు ఉన్నత చదువులకు దూరమవుతున్నారని తెలిపారు. డివిజన్ కేంద్రంలోని ఎస్సీ బాలుర హాస్టల్‌లో ఐటీఐ, ఇంటర్, డిగ్రీ, పాలిటెక్నిక్ కోర్సుల్లో రెండు, మూడో సంవత్సరం విద్యారులకు సీట్లు లేవని వివరించారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఈ సమస్యను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్‌ను ఆదేశించారు.

అర్హులకు డబుల్ బెడ్రూం ఇండ్లు : శ్రీహరి

జనగామ, జూలై 26 (నమస్తే తెలంగాణ) : అర్హులైన లబ్ధిదారులకే రెండు పడక గదుల ఇండ్లు మంజూరు చేయాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో రెండు పడక గదుల ఇండ్ల నిర్మాణాలపై జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అధ్యక్షతన రెవెన్యూ, ఇంజినీరింగ్, గృహ నిర్మాణ శాఖ అధికారులతో ఆయన సమీక్షా సమావేశం నిర్వహించారు. కడియం మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో మంజూరైన 1145 ఇండ్లలో 615 టెండర్ దశలో ఉన్నాయని, పూర్తయిన ఇండ్లకు లబ్ధిదారుల ఎంపికను త్వరగా చేపట్టాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లు పింకేశ్‌కుమార్, రోహిత్‌సింగ్, జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ ఆర్డీవోలు కొమరయ్య, వెంకన్న, గృహనిర్మాణ శాఖ నోడల్ అధికారి దామోదర్, టీజీ డబ్ల్యూ ఐడీసీ ఈఈ నరేందర్‌రెడ్డి, డీఈ కృష్ణకుమార్, ఏఈలు రమేశ్, వెంకటనర్సు పాల్గొన్నారు.

28 క్వింటాళ్ల రేషన్ బియ్యం సీజ్

నర్మెట, జూలై 28 : అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని సీజ్ చేసినట్లు ఎస్సై ఎన్ నగేశ్ తెలిపారు. ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట జిల్లా జగదేవ్‌పూర్ మండలం వట్టిపల్లికి చెందిన గుగులోత్ గోపి మండల కేంద్రంలో రేషన్ లబ్ధిదారుల నుంచి బియ్యాన్ని కొనుగోలు చేసి ప్రైవేట్ వాహనం లో తరలిస్తున్నాడు. సమాచారం తెలుసుకున్న పోలీసులు శుక్రవారం 28 క్వింటాళ్ల బియ్యాన్ని సీజ్ చేసి నిందితుడిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై పేర్కొన్నారు.

గుట్కాలు విక్రయిస్తే చర్యలు

రఘునాథపల్లి, జూలై 26: నిషేధిత గుట్కాలు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై దూదిమెట్ల నరేశ్‌యాదవ్ హెచ్చరించారు. మండలంలోని వెంకటాయపాలెం వద్ద హైవే పై ఉన్న కిరాణ షాపుల్లో శుక్రవారం తన సిబ్బందితో కలిసి ఆయన తనిఖీలు నిర్వహించారు. అశ్వరావుపల్లి (నూనెముంతలగూడెం) కి చెందిన నూనెముంతల సరిత నుంచి రూ.1500 విలువైన అంబర్, ఇతర పొగాకు ఉత్పత్తులను గుర్తించి సీజ్ చేశామని ఎస్సై తెలిపారు.

పాఠశాలల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి

ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

పాలకుర్తి, జూలై 26: నియోజకవర్గంలోని ప్రభు త్వ, గురుకుల పాఠశాలల్లో తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణి సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో ఎస్‌డీఎఫ్ నిధులు రూ.2 లక్షలు, ఎంపీటీసీల నిధులు రూ.2 లక్షలతో కలిపి ఏర్పాటు చేసిన మినీ వాటర్ ప్లాంట్‌ను ఆమె ప్రారంభించారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థుల సమస్యలతో మాట్లాడారు. మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా అని ఆడిగి తెలుసుకున్నారు. ఆనంతరం యశస్వినీరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నదన్నారు. నియోజకవర్గంలో ఆమ్మ ఆదర్శ పాఠశాలలను ఎంపిక చేసి మౌలిక వసతులు కల్పిస్తామన్నారు. పేదరికం చదువుకు అడ్డుకాదని, ఆవకాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ఆనంతరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఎమ్మెల్యే యశస్వినీరెడ్డితోపాటు కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఝాన్సీరెడ్డి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో రాములు, పాఠశాల ప్రిన్సిపాల్ స్వరూప, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు సంధ్య, ప్రశాంతి, కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరగాని కుమార్‌స్వామి గౌడ్, నాయకులు ఎర్రబెల్లి రాఘవరావు, పులి గణేశ్, భైరు భార్గవ్ పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలి

అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్

జీడికల్‌లో అధికారులతో మాట్లాడుతున్న పింకేశ్‌కుమార్

దేవరుప్పుల, జూలై 26 : చిన్నతనం నుంచే పిల్లల్లో చదువుతోపాటు ఆటపాటలపై ఆసక్తి పెంచేందుకు అంగన్‌వాడీ కేంద్రాలు ఉపయోగపడుతున్నాయని, రానున్న రోజుల్లో వీటిని మరింత ఆకట్టుకునేలా తీర్చిదిద్దనున్నట్లు అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ అన్నారు. మండలంలోని సింగరాజుపల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని శుక్రవారం ఆయన పరిశీలించారు. తరగతి గదులు, పేయింటింగ్స్, ఆహ్లాదకర వాతావరణం చూసి నిర్వాహకులను అభినందించారు. పింకేశ్‌కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించేందుకు ప్రభుత్వం నిధులు కేటాయిస్తున్నదని తెలిపారు. సింగరాజుపల్లి అంగన్‌వాడీ కేంద్రాన్ని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు కత్తుల విజయ్‌కుమార్ అభివృద్ధి చేశారని వివరించారు. దీనిని మోడల్‌గా తీసుకుని జిల్లా అన్ని కేంద్రాలను తీర్చిదిద్దుతామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమాధికారి జయంతి, ఎంపీడీవో లక్ష్మీనారాయణ, ఎంపీవో సురేశ్‌కుమార్, పీఆర్ డీఈ రామలింగాచారి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ మానస, పంచాయతీ కార్యదర్శి గొరిగె సంపత్‌కుమార్, మాజీ వైస్ ఎంపీపీ కత్తుల విజయ్‌కుమార్, మాజీ సర్పంచ్ గోపాల్దాస్ మల్లేశ్, అంగన్‌వాడీ టీచర్ రేణుక, పీఆర్ వర్క్‌ఇన్‌స్పెక్టర్ కారుపోతుల సందీప్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

లింగాలఘనపురంలో..

లింగాలఘనపురం : అంగన్‌వాడీ సెంటర్లలో చిన్నారులకు వసతులు కల్పించాలని అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ అధికారులకు సూచించారు. మండలంలోని జీడికల్ అంగన్‌వాడీ సెంటర్‌ను శుక్రవారం ఆయన పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రం ప్రహరీ, టాయిలెట్ నిర్మాణానికి రూ.2 లక్షలు మంజూరయ్యాయని తెలిపారు. ఈ నేపథ్యంలో అభివృద్ధి పనులపై ఆయన అధికారులతో చర్చించారు. అంగన్‌వాడీ సెంటర్లలో తాగునీటికి ఇబ్బందులు లేకుండా మిషన్‌భగీరథ ద్వారా వాటర్ కనెక్షన్ ఇవ్వాలని, చిన్నారులకు రూ.25 వేల విలువైన పర్నిచర్‌ను తెప్పించాలని సీడీపీవో జయంతిని ఆదేశించారు.

సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి

జిల్లా వైద్యాధికారి హరీశ్‌రాజ్

పీహెచ్‌సీలో మొక్కలకు నీరు పోస్తున్న వైద్య సిబ్బంది

రఘునాథపల్లి, జూలై 26: వర్షాకాలంలో ప్రబలే సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించి నివారణ చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్య, ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ హరీశ్ రాజ్ అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన డ్రైడే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ దవాఖానను పర్యవేక్షించారు. దవాఖానలో మౌలిక సదుపాయాలు, పరిసరాల పరిశుభ్రతపై ఆరా తీసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆసుపత్రికి వచ్చే రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి సరైన మందులు అందించాలని ఆయన వైద్య సిబ్బందిని కోరారు. తద్వారా ప్రభుత్వ దవాఖానలపై ప్రజలకు నమ్మకం పెంచాలన్నారు. వైద్యులు ఉదయం నుంచి సాయంత్రం వరకు అందుబాటులో ఉండాలని, విధుల్లో నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మాస్ మీడియా అధికారి ప్రభాకర్, మండల వైద్యాధికారి కమల్‌హాసన్, హెల్త్ సూపర్‌వైజర్లు ఝాన్సీరాణి, సులోచన, హెల్త్ అసిస్టెంట్ విష్ణువర్ధన్‌రెడ్డి, సిబ్బంది పండరి, వేణుగోపాల్‌రెడ్డి, యాదలక్ష్మి పాల్గొన్నారు.

పాఠశాలలకు 'మిషన్ భగీరథ' నీరందించాలి

బచ్చన్నపేట : మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలలకు మిషన్‌భగీరథ నీరు అందించాలని ఈఈ శ్రీకాంత్ సూచించారు. శుక్రవారం పంచాయతీరాజ్ ఏఈ ప్రశాంత్, పంచాయతీ కార్యదర్శి బృంగి రూపాచైతన్యతో కలిసి గ్రామంలో తాగునీటి సరఫరాపై ఆయన సమీక్షించారు. శ్రీకాంత్ మాట్లాడుతూ మిషన్‌భగీరథ ద్వారా ప్రతి ఇంటికీ తాగునీరు అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, కార్యాలయాల్లోకి సక్రమంగా సరఫరా చేసేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలో డ్రైడేను నిర్వహించారు. పాత కుండలు, గోళాలు, ఇళ్ల ముందు నీరు నిల్వ ఉండకుండా చూడాలని ఆయన ప్రజలకు సూచించారు.

విద్యార్థులు నైపుణ్యాన్ని పెంచుకోవాలి

జఫర్‌గఢ్, జూలై 26 : ఆధునిక యుగంలో మార్పులకనుగుణంగా విద్యార్థులు చదువుతోపాటు తమ నైపుణ్యాలను పెంచుకోవాలని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శ్రీకాంత్ కోరారు. మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో శిక్షా సప్తాహ స్కిల్ డే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. పాఠశాల ఫిజికల్ ట్రైనింగ్ ఉపాధ్యాయులు రాజుతో కలిసి ఆయన మాట్లాడారు. డిజిటలీకరణపై అవగాహన కలిగించేందుకు శిక్షా సప్తాహ సిల్క్‌డే దోహదపడుతుందన్నారు. అనంతరం కార్గిల్ విజయ్ దివస్‌ను నిర్వహించారు.

9న సేవాలాల్ రాష్ట్ర మహాసభలు

తరిగొప్పుల, జూలై 26 : వచ్చే నెల 9న నిర్వహించే సేవాలాల్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సంఘం మండల అధ్యక్షుడు సభావాత్ అలాపతినాయక్, జిల్లా ఉపాధ్యక్షుడు మూడావత్ రాజునాయక్ కోరారు. శుక్రవారం వారు మండల కేంద్రంలోని చౌరస్తాలో కరపత్రాలను ఆవిష్కరించారు. అలాపతినాయక్ మాట్లాడుతూ ప్రపంచ ఆదివాసీ దినోత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర మహాసభలను నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో బానోత్ రమేశ్, భూక్యా శ్రీకాంత్, బానోత్ అనిల్, గుగులోత్ అనిల్, జబర్‌లాల్ పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు అన్యాయం

- కాంగ్రెస్ నేతృత్వంలో నిరసనలు
- ప్రధాని మోదీ దిష్టిబొమ్మల దహనం

నర్మెటలో మోదీ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

నర్మెట/బచ్చన్నపేట/తరిగొప్పుల/పాలకుర్తి, జూలై 26 : కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించలేదని ఆరోపిస్తూ శుక్రవారం కాంగ్రెస్ నాయకులు నర్మెట, బచ్చన్నపేట, తరిగొప్పుల, పాలకుర్తి మండల కేంద్రాల్లో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్రమోదీ దిష్టిబొమ్మలను దహనం చేశారు. నర్మెటలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రాజబోయిన లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో రాష్ట్రంలోని పలు ప్రాజెక్టులకు నిధులు కేటాయించలేదన్నారు. బీజేపీ వివక్షకు ఇదొక నిదర్శనమని వారు పేర్కొన్నారు. ఆ పార్టీకి రాష్ట్రం నుంచి ఎనిమిది మంది ఎంపీలు, ఇద్దరు కేంద్ర మంత్రులున్నా నిధులు తీసుకురావడంలో విఫలమయ్యారని విమర్శించారు. ఇప్పటికైనా ప్రధాని మోదీ తెలంగాణపై వివక్ష మాని నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ కూకట్ల చంద్రమౌళి, నాయకులు బండి అశోక్, వంగ భూపాల్‌రెడ్డి, ప్రజ్ఞపురం శ్రీధర్, కన్నెబోయిన రామకృష్ణ, కొన్నె తిరుపతి, వడపల్లి రాజు, కొన్నె అంజయ్య, బూస అంజయ్య, చెవుల రాజు, తీగుళ్ల భూపతిరెడ్డి, వలబోజు శ్రీనివాస్, బత్తుల కర్ణాకర్, వంగాల గోవర్ధన్, ముడికె పరమేశ్వర్, గడ్డం వినోద్ దయాకర్, సాయి, బన్నీ, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు. బచ్చన్నపేటలో నిర్వహించిన ధర్నాలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నూకల బాల్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్, బాలరాజు, సందీప్, ఎల్లయ్య, నరేశ్, హరిక్రిష్ణ, నరేశ్, పాషా, కిష్టయ్య, రమేశ్, భాస్కర్, మహాత్మాచారి, యూసూఫ్, శ్రీనివాస్, ఎల్లరెడ్డి, నర్సింగరావు, రాజయ్య, నగేశ్, సిద్ధులు, భాస్కరాచారి, రాములు, నరేశ్ పాల్గొన్నారు. తరిగొప్పులలో మండల అధ్యక్షుడు యాదగిరి, గ్రామ అధ్యక్షుడు కనకయ్య, నాయకులు చంద్రయ్య, ఇంద్రారెడ్డి, యాకూబ్, రాజు, అరుణ్‌రెడ్డి, పోశయ్య, శివకుమార్, సత్తయ్య లూక, సత్తయ్య, లక్ష్మీనారాయణ, నరహరి, జోసప్, లింగం, భిక్షపతి, ఉదయ్, అంజయ్య, కొమురెల్లి, బుచ్చయ్య, కిరణ్, శ్రీనివాస్‌గౌడ్, బంటి, గాలయ్య పాల్గొన్నారు. పాలకుర్తిలో నిర్వహించిన కార్యక్రమంలో కొడకండ్ల బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల అధ్యక్షుడు గిరిగాని కుమార్‌స్వామిగౌడ్, నాయకులు జలగం కుమార్, కారుపోతుల శ్రీనివాస్ ,గడ్డం యాకసోమయ్య, భాస్కర్, వెంకన్న పాల్గొన్నారు.

రాజరాజేశ్వరి అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

శాకంబరీ అలంకరణలో రాజరాజేశ్వరి

జనగామ, జూలై 26 (నమస్తే తెలంగాణ) : జిల్లా కేంద్రంలోని గుండ్లగడ్డ శ్రీఉమామహేశ్వర ఆలయంలో రాజరాజేశ్వరి అమ్మవారు శుక్రవారం శాకంబరీ రూపంలో భక్తులకు దర్శనమిచ్చారు. పురోహితుడు ఆలయానికి రాకున్నా పూజా కార్యక్రమాలను స్థానిక మహిళా భక్తులే నిర్వహించడం విశేషం. గర్భాలయ ఆవరణ అంతా వివిధ రకాల కూరగాయలు, ఆకుకూరలు, పూలు, పండ్లతో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. శాకంబరీ రూపంలోని రాజరాజేశ్వరి అమ్